తండాల రూపుమార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- మఠంపల్లి, పాలకవీడు మండలాల నుంచి చేరికలు

హుజూర్‌నగర్, నవంబర్ 14 : అభివృద్ధి ఆమడ దూరంలో ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి వాటి రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన సమక్షంలో మఠంపల్లి, పాలకీడు మండలాల నుంచి కాంగ్రెస్, సీపీఎం నుంచి 30కుటుంబాల వారు, రఘునాథ పాలేనికి చెందిన కాంగ్రెస్ నాయకుడు యాగప్ప , బెట్ట తండా నుంచి సీపీఎం నాయకుడు రవినాయక్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 4వేల తండాలను , నియోజకవర్గంలో 49 తండాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిందన్నారు. నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుతో గిరిజనులు స్వయం పాలన కొనసాగిస్తున్నారన్నారు. పోడు భూములకు పట్టాలు, గిరిజనులకు 10శాతం రిజర్వేషన్, హైదరబాద్ నడ్డి బొడ్డున బంజారభవన్, హుజూర్‌నగర్‌లో బంజారా భవన్ నిర్మించిందన్నారు. మఠంపల్లి రైల్వే స్టేషన్‌కు సంతు సేవాలాల్ పేరుతో పాటు, ప్రతియేటా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవ లాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ సీఎం కేసీఆర్ గిరిజన బాంధవుడిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో మఠంపల్లి జడ్పీటీసీ జగన్‌నాయక్ , పాలకవీడు మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, గిరిజన నాయకులు నవీన్‌నాయక్, ఇస్లావత్ బాలాజీ, నగేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అదేవిధంగా హుజూర్‌నగర్ పట్టణంలోని 18వ వార్డుకు చెందిన బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు గోపినాథ్, యూత్ నాయకులు సైపుల్లా, నవీర్, జావీద్, ఉపేందర్, హర్షత్, సాయినాథ్, అవినాశ్ ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

నేటి నుంచి ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రచారం షురూ

నేరేడుచర్ల, నవంబర్ 14 : బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఈ నెల 15న మండలంలోని చిల్లేపల్లి గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటలకు చిల్లేపల్లి సమీపంలోని ముసీనది వద్ద ఉన్న గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభిస్తారని తెలిపారు. 8.30గంటలకు చింతకుంట్ల, 9గంటలకు బొడల్‌దిన్న, 9.30కి బూర్గులతండా, 10కి సోమప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. 11 గంటలకు సోమారం, 11.30కి ముకుందాపురం, 12గంటలకు యల్లారం, 12.30 దాచారం, 1గంటలకు కల్లూరు, 2గంటలకు పెంచికల్‌దిన్నలో ప్రచారం నిర్వహించిన అనంతరం భోజన విరామం ఉంటుందని పారు. తిరిగి 3గంటలకు మేడారం, 3.30కు బక్కయ్యగూడెం, 4గంటలకు పత్తేపురం, 4.30కు వైకుంఠాపురం, 5గంటలకు జానల్‌దిన్న గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నందున పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

'సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే చర్యలు'

హుజూర్‌నగర్, నవంబర్ 14 : ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ భాధ్యతగా నడుచుకోవాలని ఎస్ఐ సైదిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియాలో ఇతరులను కించ పరిచేలా,రెచ్చగొట్టేలా, అవమానపరిచేలా ప్రచారం చేయడం, రూమర్స్ సృష్టించడం వంటివి, రాజకీయ పార్టీల నాయకుల గురించి తప్పుడు ప్రచారాలు చేయడం లాంటివి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే సంబంధిత వ్యక్తులపై, వాట్సాప్ అడ్మిన్స్‌పై చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

CHANGE OF NAME
★I, VIJAYAMMA, W/o. Rama Krishna Naik Guguloth. H.No. 5-73, Kappala Kunta Thanda (V), Mellacheruvu (M), Suryapet Dt., T.S. Have Changed My Name to Gugulothu Kowsalya For all Future Purposes.
NT-314957

WANTED
★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో పద్దులకు/వేషింట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూర : 9182777638

శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం

కల్యాణతంతు జరిపిస్తున్న అర్చకులు

మఠంపల్లి, నవంబర్ 14 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు మంగళవారం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లి రావు, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

నేరేడుచర్ల : జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల / మేళ్లచెర్వు, మునగాల / నడిగూడెం, నవంబర్ 14 : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో భారతదేశపు మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం బట్టు మధు, లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు చల్లా ప్రభాకర్ రెడ్డి, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, రషీద్‌ఖాన్, వెంకటేశ్వర్ రావు, నర్సింహారావు, మాధవి, కల్యాణి, స్రవంతి, రవి, శ్రీనివాస్, నగేశ్, కల్పన, సరస్వతి, విజయలక్ష్మి పాల్గొన్నారు. మేళ్లచెర్వు మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మునగాల, నడిగూడెం మండలాల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి కుటుంబసభ్యులు



హుజూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి సతీమణి రజిత

నేరేడుచర్ల : సోమారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్టాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి సోదరుడు శేఖర్‌రెడ్డి

మఠంపల్లి, నవంబర్ 14 : వచ్చే ఎన్నికలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు మంగళవారం విస్తృత ప్రచారం చేశారు. మండలంలోని మట్టపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ దాసరి విజయలక్ష్మి, వార్డు మెంబర్లు పరంకుశం, అయ్యప్ప ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి శానంపూడి సైదిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : బీఆర్ఎస్ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోదరుడు శేఖర్‌రెడ్డి కోరారు. మండలంలోని సోమవారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, మండల ఎన్నికల ఇన్‌చార్జి, డీసీసీబీ డైరెక్టర్ రంగాచారి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్, శ్రీను, ఎలిషా, నగేశ్, రఫిక్, నగేశ్, సైదులు, బజార్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని వేపలసింగారంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అన్నెం శిరీష మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో పేదలకు మేలు చేసేలా ఉందన్నారు. ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొండారెడ్డి, ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపును కోరుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. 2వ వార్డులో చేపట్టిన ప్రచారంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి సతీమణి రజిత పాల్గొని కారు గుర్తుపై ఓటేసి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్, తండు సాయిరాం, హరికృష్ణ, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, అట్లూరి మంజుల, మైనార్టీ నాయకులు షఫీ, దొంతిరెడ్డి పద్మ, నవీన్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు పార్టీ మ్యానిఫెస్టోకు సంబంధించిన డోర్ పోస్టర్‌ను చూపుతూ మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు తగిన న్యాయం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఏ నాయకుడు చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని ఎమ్మెల్యే చేశారన్నారు. కావున మరోసారి ఎమ్మెల్యేగా శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ కడియం స్వప్న, సర్పంచ్ టి.సీతరాంరెడ్డి, ఉప సర్పంచ్ సైదాబీరాజ్‌మహ్మద్, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పెండెం వీరయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ప్రదాని సైదులు, నాయకులు మన్సూర్ అలీ, పిట్ట నర్సయ్య, నగేశ్, గోపాల్, వినోద్, హుస్సేన్, వెంకటేశ్వర్లు, గారకుంటతండాలో బాణోతు సైదానాయక్, గుగులోతు హేమ్లానాయక్, నరేందర్, లక్ష్మణ్, వీరు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మఠంపల్లి : మట్టపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి